కథానిక :

పాపఫలం

'అవనీంద్ర'

ఆ సాయంత్రం ప్రఫుల్ల యింట్లో వంట చేస్తోంది బాగా చీకటిపడింది. ఒంటిరిగా, అంత పెద్ద ఇంట్లో, తనొక్క మాత్రం ఉంది. తోడికొడలు మాణిక్యం తనకు కాదన్నట్లుగా పోయిగా ఎక్కడికో పెత్తనానికి వెళ్లిపోయింది. రాత్రి పొద్దుపోయిగాని భోజనానికి రాదు. అంతవరకూ ప్రఫుల్ల ఆమె చరణదాసీవలె ఆ వంట ఇంట్లో పడిగాపులు పడి కూర్చో ఇదీ రోజూ ఇంట్లో జరిగేపద్ధతి. ఈ తన దుస్థితిని తలుచుకోగానే ప్రఫుల్లకు నిజంగా దుఃఖమే కలిగింది తనేం పాపం చేసేందని, దెలి వేసినట్లు ఒంటరిగా బావురుమనే ఇంట్లో వదలి పెట్టాలి? ఎందుకో మరీ ఆ రోజున కుమిలి కుమిలి ఏడుస్తూ ఒకవిధముగా కళ్ల వెంబడి నీళ్లు కారుస్తూ పొయ్యి ముందర కూర్చొని ఉంది. తన భర్త తనని ఇంత నిర్దాక్షిణ్యంగా చూస్తున్నందుకు తన విధికి తనకే తిట్టుకుంది! తన జీవితం అంతటితో అంతమైపోతే బాగుండునని పించిది. ఆ వెగటుచే తననే తనే అసహ్యించుకోవలసివచ్చింది. తను తన భర్తకు ఏం అపరాధం చేసిందని తన పైపతును క్రీగంటనైనా చూడడు? తను అందమైనది కాదా? తన భర్తకు కావలసిన పనులన్నీ సరిగా వేళకు మెళకువగానే చేస్తుందే... ఎక్కడ తనికి లోపమై పోతుందోనని ఏ వేళకు ఏ పని చెయ్యాలో తన క్షేమంకూడా చూసుకోటం మానుకొని చేయటం లేదూ? ఇంకేమిటి తనవల్ల లోపం? ఆమె కొకే సమాధానం తోచింది. అతనికి తను భార్య కావటమే పెద్దలోపమని.

మాణిక్యం యొక్క విలాసాలూ, విహారాలూ చూస్తే ఆమె కొక్కొక్కప్పుడు అసూయ కూడా పుడుతుంది. తనభర్త ఆమెతో ఎప్పుడూ అంత చదువుగా మాట్లాడుతాడే, తను భార్య ఐవుండి కూడా అంత మాత్రం మాట్లాటానికి నోచుకోలేదూ? అయినా అతనికే ఆవిడకీ సంబంధం ఏమిటి? అసలతను ఆవిడతో ఎంతో కంత విరివిగా తిరగాలి. లోకమంతా తిట్టిపోస్తున్నా సిగ్గులేదే! ఇదంతా కాలవైపరీత్య మనుకొంది. మొదటిరోజుల్లో భర్తతనతో అంతగా మాట్లాడకపోవటం కొత్త అనుకుంది. సంవత్సరమాయె, రెండు, సంవత్సరాలాయె..... వాలుగో సంవత్సరం కూడా గడిచి; ఐదో సంవత్సరంలో సగం భాగంకూడా ఐపోయింది. ఇంకా కిత్తేమిటి తనముఖం కాకపోతే... అని తనే నిందించుకోటం. భర్తకీ, మాణిక్యానికీ, ఏదో సంబంధం ఉందనీ, ఇద్దరి శీలములూ అపవిత్రమనీ, వార్త తనచెవిని పడి కొద్దికాలమే ఐంది. తను గమనించలేదు. అంత ఊహించనూ లేకపోయింది. ఇదేవార్త తరువాత తరువాత, లోకం అంతా చాటింపు ఐంది. దాని పర్యవసానం, పాపఫలం తను ఇప్పుడు అనుభవిస్తూంది ఇక ఎంతకాలమని తను ఊరుకుంటుంది? తనుతన భర్తను వారించలేదూ? యేమయినాసరే, ఆ రాత్రి అతను నిరాకరించినా పడకగదిలో చొరబడి, అతని శీలంయొక్క కళంకాన్ని బయటపెట్టి, ఆ కళంకపు రూపుమాపుకోమని ఉద్బోధిద్దామని పూనుకుంది. అంతటి ఉద్రేకమూ కలిగింది,

ఇంటి మధ్య వసారాలోకి వచ్చింది. దక్షిణ వైపుగదిలో ఏవో గుసగుసలు వినిపించినయ్. నెమ్మదిగా పల్లలే గది దగ్గిరకివెళ్లింది. లోపన ఘడియ వేసిఉంది. తలుపు సందుల్లోంచి వరికింటనూసింది. తన కళ్లచూతనే నమ్మలేకపోయింది! లోకంలో అంతా అంటూంటే వినడమే కాని ప్రత్యక్షంగా వారిద్దరినీ ఒకేచోట ఎప్పుడూ చూడలేదు. ముఖ్యంగా ఆ రోజున తన బావగారు ఊళ్లో లేకపోవటం కారణమని ఆమెకు తోచింది. తలుపు బాదుదామా అన్నంత కోపం వచ్చింది. తనస్థానాన్ని తన తోడికోడలు ఆక్రమించుకోటాని కెక్కడిది అధికారం? తన హృదయంలో మంటమండి పోతూంది. అయినా తటపటాయించింది ఆ పని పమయం చూసి చేద్దామని, ఇప్పుడే తొందరపడితే అభాసు అవుతుందని నిశ్చయించి, తన ఉద్రేకాన్ని అణచుకొని వంట ఇంట్లోకి వెళ్లింది. అన్నం అప్పుడే పరిగా ఉడికిఉంది. క్రింద దింపి ఏదో తలపోస్తూ అల్లాగే కూర్చుంది. కొంతసేపటికి "వంట అయిందా?" అంటూ భర్త వచ్చి ఊరిమాడు.

"అయింది. మీకు వేళ లెక్కడ తెలుస్తుయ్? మీ విసోకాల్లో?.....అని యేమో అనబోతూంది. ఫేట్‌మని లెంపకాయ తగిలింది. దాంతో కళ్లుతిరిగి కింద పడిపోయింది. కొంతసేపటికి తెలివి వచ్చి, లేచిచూచింది ఎవ్వరూ లేరు. నెమ్మదిగా వరండాలోకి వచ్చి చూచింది. యెవ్వరూకనుపించలేరు. రాత్రి ఫది ఐంది. పదకొండయింది. జాడ లేదు. వంటయింటి తలుపు ఘడియ వేసి ఆ రాత్రి అన్నం తినకండానే చీర చెంగె నేలమీద పరుచుకొని పడుకుంది. అమితమైన నిద్ర ఆమెను ఆవేశించింది.

... ...

భర్త అభిరాముడు, వెంట ఒదిన మాణిక్యం యిద్దరూ ప్రఫుల్ల దగ్గిరికి వచ్చారు. మాణిక్యం కాళి ఐంది! గబాగబా నోట్లో గుడ్డలు కుక్కి చేతులు కట్టేసి కాళ్లమీద వెళ్లి కూర్చుంది. అభిరాముడు మెడ నొక్కి ఊగుకున్నాడు!

"ఆఁ...!" అని ఒక వెట్టి అరుపుతో ప్రఫుల్ల ప్రాణాలు విడిచింది. ఆ రాత్రే దహన సంస్కారాలు గపేచుప్‌గా జరిగిపోయినయ్.

* * * *

అభిరాముని మనస్సులో ఎప్పుడూ కెలకవేస్తూనే ఉంది. అప్పుడు చేసిన క్రూరకృత్యానికి దారి తీయించిన అప్పటి తన ప్రవృత్తికీ ఇప్పటి మనిషికీ చాల భేదం ఉంది. అప్పటి స్థితిని, తన వర్తన యొక్క వైపరీత్యాన్ని తలుచుకుంటే, ఇప్పుడతనికి 'ఛీ' అనిపిస్తుంది, అప్పుడతను, క్రూరుడు. ఇప్పుడెంతో ఉదారుడు, సౌమ్యుడూ శాంతిమంతుడున్నూ; కాని ఇప్పుడతని సద్వృత్తిని ఎవరు గమనిస్తారు? ఎప్పుడొకసారి ఒక మనిషి తను సహజంగా మంచివాడైనప్పటికిన్నీ, ఏ పొరపాటువల్లగానీ, లేక పరిపరాల పరిస్థితుల ప్రోద్బలం వల్లగానీ ఏదైనా చెడుపని చేస్తే, అప్పుడే లోకం అంతా దుయ్యబట్టి, ఆ మనిషిని పూర్తిగా నిషేధిస్తుంది తలెత్తుకో తిరగ నివ్వదు. అల్లాగే అభిరాముడు ఏ అశుభసమయంలో, తనలో కల్పితమైన క్రూర ప్రవృత్తి చేత తను చేయలేని తప్పును చేశాడో, అప్పుడే జనంఅంతా తనని వెలి కేసినట్లు విపర్జించారు. ఈ స్మృతి అతనిని ఎప్పటి కప్పుడు కెలుకుతూనే ఉంటుంది అది మరచి తిరిగినప్పుడు సహజమైన మనిషి ఔతాడు. ఆ క్రూర కార్యం జ్ఞప్తికి వచ్చినపుడు అమిత విచారంతో నిండి పోతాడు. తనను తనే దూషించుకుంటాడు. తను జీవితం వృథాగా అజ్ఞాతంగా గడుపుకున్నట్లుగా తీర్పలేని ఒంటరి తనాన్ని అనుభవిస్తాడు.

ఒకరోజున సాయంత్రం అభిరాముడు యింట్లో వరండాలో ఒంటరిగా పడకకుర్చీలో కూడుకొని పేపరు చదువుకుంటున్నాడు. ఆ నాడతని మనస్సు చాలా ఉత్సాహంగా ఎందుకో తనకు తెలియని ఆనందం అతనిలో ఉబికి పోతూంది. సరిగా అదే క్షణంలో పేపర్లో, ఒక శీర్షిక అతని కళ్లకు కొట్టొచ్చినట్లు కనిపించింది:

"ఇద్దరు భార్యలనూ చంపిన భర్త!"

అని ఒళ్లంతా నసుర్పొడిచింది. ఒంట్లో రక్తం సలసలా కాగిపోయింది ఒక్కక్షణంలో! తను చేసిన తప్పు మళ్లా కళ్లకు కట్టినట్లు గుర్తు వచ్చింది. అప్రయత్నంగా కుర్చీలోంచి లేచి అటూఇటూ అర్థంకాకుండా త్వరత్వరగా పచారీలు చేయటం ప్రారంభించాడు. తల గిర్రున తిరిగిపోయింది. తననే యెవరో వెక్కిరిస్తున్నట్లు యీ వార్త పత్రికలో ప్రకటించారా? అని పించింది. తనలాటి క్రూరప్రవృత్తి ప్రపంచంలో మరి యొకనికి కలిగి క్షుమింపజాలని యీ లాటి ఘోరకృత్యాన్ని చెయ్యడానికి పురికొల్పిందా? "ఆ మానవుడు హృదయం లేని, అడవిలోని క్రూర మృగమా? అప్పుడూ నా మనస్సూ నేనూ అంతేగా! నా ధర్మపత్నిని నా యీ చేతులతో ఆమె చేసిన కొద్ది పోరపాటుకి, నా మహా అపరాధాన్ని తెలుసుకోనిచ్చలేక, ఆమె ప్రాణాన్నే హరించానే....." దుఃఖ వివశుడయాడు. తను చేసిన యీ మహా పరాధానికి తనకు మరెట్టి ఘోర శిక్ష విధి చాలీ. అభిరాముడు సిగ్గుతో తల వంచుకున్నాడు. తనకు ఎప్పుడో అంతకన్న మరి స్మరించరాని ఘోర శిక్ష విధించబడుతుందని నిశ్చయించుకున్నాడు. అట్టిది తనకు కలుగుతే తన జన్మలో ఆ పాపఫలాన్ని కూడా అనుభవించినట్లుగూడా వుంటుందని సంతృప్తిగూడా చెందాడు. ఆసాయంత్రం వంట చేసుకో లేకపోయాడు. పస్తున్నాడు. వెల్లె నెమ్మదిగా పక్కమీద పడుకున్నాడు. తనకు కలిగిన బాధను నివారించుకోటానికి ఉపాయ మతనికి మరింకేమీతోచేలేదు. ఎంతోసేపటికిగాని నిద్ర పట్టలేదు. నిద్రపడితేనయినా ఆ తన క్రూర కృత్య స్మరణ మనే నరకంనుంచి ఆరోజుకి తప్పించుకో గలుగుతానురా బాబూ అనుకున్నాడు. అప్పుడతడు తోటి ప్రాణాన్ని తీయగలిగాడు. ఇప్పుడతను తన ప్రాణాన్నే ఎందుకు బలవంతంగా తీసికోగూడదూ? అదే తన అపరాధానికి పరిహార మవుతుందిగా!...కాని యిప్పటి తన మనస్సు అతిసున్నితము. జాలిగుండె. అందుచేత మనస్సట్టి కార్యానికి తా నివ్వలేదు.

ఎట్లాగైతేనేం రాత్రి రెండు గంటలప్పుడు అతనికి నిద్రపట్టింది.

ఏదో పాడుకల వచ్చినట్టుంది. అభిరాముడు కలవరంగా కణుకుతూ అధాట్టున పక్కమీంచి లేచాడు. ఒళ్లేమో తెలియటం లేదు. గిర్రున తిరిగిపోతూన్నట్టు, భ్రమ..... తెల్లవారింది. వికలమైన మనస్సుతోనే కాలకృత్యాలన్నీ తీర్చుకున్నాడు. ఏడూ ఎనిమిది గంటల వేళ అన్నగారు కారు దిగి వచ్చినట్లున్నాడు. ఇంట్లో అడుగుపెట్టాడు! తనను అప్పుడు విడిచి వెళ్లిన అన్నగారు ఈ మధ్యలో ఎక్కడా ఐపు లేకుండా ఒక్కమాటుగా ఇంతతలవని తలంపుగా తన యెదుట సాక్షాత్కరించేటప్పటికి, అభిరామునికి నిజంగా ప్రాణాలు లేచివచ్చినట్లైంది. తన ఒంటరితనం ఒక్కమాటుగా మాయమైపోయిన ట్లనిపించింది. చివాల్న పడకకుర్చీలోంచి లేచి, అన్నగారిని ఒక్కమాటుగా ప్రేమపరవశంలో గాఢాలింగనం చేశాడు. ఆ పరమానందంలో ఇద్దరికీ నోట మాట రాలేదు. ఇద్దరూ మళ్లా యథామనోస్థితికి వచ్చింతరువాత, అభిరాముడు—

"అన్నయ్యా. ఎక్కణ్ణుంచి రావటం..."అని ఆదరణపూర్వకంగా అడిగాడు...

"చాలకాలమైంది నిన్ను విడిచి వెళ్లి. ఎక్కడని చెప్పను. దేశాలన్నీ తిరిగాను. ఇప్పుడుమాత్రం కొంచెమా పట్నంలో స్థావరం చిక్కింది. గుడివాడనుంచే వస్తున్నాను.....ఊఁ. ఐతే, నీవు ఒంటరిగా వంటా పెట్టూ చేసికొంటూ ఎల్లా వున్నావో గదా. నీవు ఎల్లా వున్నావో తెలిసికోపోదామనే వచ్చాను. నీ ఆరోగ్యం బాగుంటోందా?"

"ఆఁ. ఉంటున్నాను అలాగే..."అని నిదానంగా విచారాన్ని సూచిస్తూ సమాధానం చెప్పాడు.

మధ్యాహ్నం భోజనా లయింతరువాత, అభిరాముడు కుర్చీలో, అన్నగారు పట్టెమంచంమీద శయనించారు. కొద్దిసేపు ఇద్దరూ నిశ్శబ్దంగా ఉన్నారు. ఆ తరువాత అన్నగారే ప్రసంగం ప్రారంభించాడు.

"అబ్బాయీ, నేను నీతో ఒక పని ఉండిగూడా వచ్చాను."

"ఆ? ఏమిటి?" అన్నాడు ఆతురతగా అభిరాముడు.

"నీకు కష్టం కలగ దంటే చెబుతానుమరి..."

"కష్టం దేనికి! చెప్పచెప్పు."



గుంటూరు క్రిస్టియన్ కాలేజి వైస్ ప్రిన్సిపాల్ టి. ఎస్. పౌలస్‌గారు, లూథరన్ చర్చి మిషన్‌వారి తరఫున వీరు యూరప్, అమెరికాలలో పర్యటించుటకు త్వరలో వెళ్ళెదరు.

"నీవు పూర్తిగా మారిపోయావు సుమా. ఇది వరకు మనిషివే కావు. అది తెలిసికున్న తరువాతే నేను నీ దగ్గరికి రావటానికి సాహసించాను". అభిరామునికి యిది విన్న తరువాత, తల యెత్తలేని సిగ్గే కలిగింది. "నీవు ఎంతకాలమని ఒంటరిగా యిల్లా గడుపుతావు? ఆ పాడుతోజులు వెళ్లిపోయినయ్. ఇక మనం ఆ పాడుతోజుల్ని తలవకూడదు. కాని నేను నీకు ఒక సలహా యిస్తాను. అది నీవు చేస్తానవాలి.....అంతే నాకు కావలసింది..." అని ఉత్సాహంతో అన్నగారు ప్రసంగాన్ని ఒక దోవకి తీసికోవచ్చాడు. అభిరాముడు అప్పుడప్పుడు సమాధానం చెప్పనే లేకపోయాడు. అతని హృదయంలో మానుతున్న పుండును కెలికిన ట్లయినది.

"నిన్ను బాధిస్తున్నానా?.....ఐతే మరొకప్పుడు చెబుతాను..." అని అన్నగారు వెనకకి తగ్గంగానే అభిరాముడు ఇక బాగుండదని"అబ్బే, యేంలేదు. చెప్పు, యిప్పుడేచెప్పు. చెప్పడంలో తప్పేముంది." అని మనస్ఫూర్తిగా అనగల్గాడు.

"నీవు ఇంకాచిన్నవాడివే. ఒకింటివాడవైతే మళ్ళీ, నేను సంతోషిస్తాను. నీకు ఒక సంబంధం వచ్చింది. వాళ్లు నాదగ్గరకు వచ్చారు, నీవు సమ్మతిస్తే సుముహూర్తం నిశ్చయిద్దాం. అందుకనే ప్రత్యేకం ఆ పని పెట్టుకొని వచ్చాను." అని టూకీగా ప్రసంగాన్ని ఆయన పూర్తి చేశాడు.

"ఇంకా పెళ్లి యేమిటి అన్నయ్యా, నేను చేసిన మహాపరాధానికి నాకు ఇంతికన్న వేరే పరిహారం లేదు. నేను ఇంక పెళ్లిచేసుకుంటానికి తగను. నా జీవితానికి ఇంకా క్షమాపణ లేదు. నారోజులు యిలా వెళ్ళిపోతే చాలు. నా వలన మరింకొకరు బాధపడి బ్రతకటం సహించలేను. ఇలాటి శిక్షయినా ఉంటే చాలు." అని ఎంతో విచారంతో నిండిన ఉద్రేకంతో అభిరాముడు చెప్పాడు.

"లేదు. అభ్యంతర పెట్టకు. నీ ప్రవృత్తి మారింది. ఆ రోజులు మరిచిపో. నీవు యిలాగే ఉంటే నీకు ఆ స్మరణ తప్పదు. అది ఎప్పుడూ జ్ఞాపకం వస్తూనే ఉంటుంది. మళ్లా సంసారంలో పడితే అన్నీ మరచిపోగలవు. నామాట విను. పెద్దవాణ్ణి కాబట్టి అభ్యక్తమయిందేమో చెప్పటం లేదు. బాగా ఆలోచించు. నాకు సాయంత్రానికి చెబుతే, నేను ఊరెళ్లి అన్నీ సిద్ధంచేస్తాను. తిరుగు చెప్పకు." అని అన్నగారికున్న అధికారాన్ని చలాయించుతూ, వాత్సల్యపూర్వకంగా చెప్పాడు.

సాయంత్రానికి ఆలోచించాడు అభిరాముడు. తన ఇంట్లో మళ్లీ దీపం పెట్టడానికి సాహసించిన యువతిని మనస్సులో ఊహించుకున్నాడు తన ప్రవృత్తి పూర్తిగా మారిందికనుక అన్నంగారు చెప్పిందంతా తనమేలు కొరకేనని తేల్చుకొని తన నిశ్చయం, అన్నగారికి తెలియజేసాడు. మళ్లా ఒక శుభసమయాన అతని చీకటింట్లో దీపం వెలిగింది.